లోయలో పడ్డ బస్సు : 6గురి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం గ్రామ సమీపాన అటవీ ప్రాంతంలో శనివారం ఉదయం రాజమండ్రి నుండి నర్సీపట్నం వెళ్లే బస్సు అదుపు తప్పి లోయలో పడింది. బస్సులో 25 మంది ప్రయాణికులు ఉండగా వారిలో 6గురుకి తీవ్ర గాయలైయ్యాయి. అటుగా వెళ్తున్న మండల టిడిపి శ్రేణులు హుటాహుటిన బస్సులో ఉన్న ప్రయాణికులను రక్షించి ఆటోలలో జడ్డంగి పిహెచ్సికి తరలించారు. అక్కడ ప్రాథమిక వైద్యం అందించిన వైద్యులు, 6గురి పరిస్థితి విషమంగా ఏలేశ్వరం, రాజమండ్రి, నర్సీపట్నం ఆసుపత్రులకు తరలించారు. బెకేం మంగతయారు, పాములూరి రవి, గుర్రాల కుమారి, పెదపాటి వరలక్ష్మి, కురుముళ్ల మంగా, సోమిరెడ్డి గౌరమ్మ లు గాయపడిన వారిలో ఉన్నారు. రాజవొమ్మంగి సీఐ సన్యాసి నాయుడు మాట్లాడుతు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. సకాలంలో ప్రయాణికులను రక్షించిన టిడిపి కి చెందిన దంతులూరి శివాజీ రాజు,గొల్లపూడి పెద్దిరాజు,ముప్పన మోహన్, మరిచర్ల శ్రీను తదితరులును ఈ సందర్భంగా అభినందించారు.

చింతపల్లి - నర్సీపట్నం కొండ రహదారిలో రాకపోకలు నిలుపుదల

విశాలాంధ్ర-చింతపల్లి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి అల్లూరి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చింతపల్లి నర్సీపట్నం ప్రధాన రహదారులను లంబసింగి - దౌనూరు కొండ రహదారిలో కొండచరియలు విరిగిపడి ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున ప్రయాణికులు, వాహన చోదకులకు కొండ ప్రాంతంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా చింతపల్లి నర్సీపట్నం కొండ రహదారిలో రాకపోకలను తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు స్థానిక ఎస్సై అరుణ్ కిరణ్ ఆదివారం తెలిపారు. ఇందులో భాగంగానే మైదాన ప్రాంతం నర్సీపట్నం నుంచి చింతపల్లి మీదుగా భద్రాచలం వెళ్లే మార్గం ఆంధ్ర కశ్మీర్ కొర్రుబయలు(లంబసింగి) కేంద్రంలో చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి వాహనాలను నిలుపుదల చేయడం జరిగిందని ఆయన వివరించారు. ప్రభుత్వం అధికారులు తీసుకున్న నిర్ణయాలతో వాహన చోదకులు, ప్రయాణికులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

అల్పపీడన ద్రోణి ప్రభావంతో నీటమునిగిన పంట పొలాలు

నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

విశాలాంధ్ర-చింతపల్లి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడ ద్రోణి ప్రభావంతో అల్లూరి జిల్లా మన్య ప్రాంతంలో కుండ పోత వర్షం కురుస్తున్న కారణంగా పంట పొలాలు జలమయ మయ్యాయి. వివరాల్లోకి వెళ్తే మారుమూల బలపం పంచాయతీ పరిధిలోని తడ్డపల్లి, సబ్బపల్లి గ్రామాల గిరి రైతులు వేసిన పంట పొలాలను అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఉధృతంగా కురుస్తున్న వర్షం కారణంగా ప్రవహిస్తున్న వర్షపు నీటితో పంట పొలాలు నీట మునిగి కొట్టుకుపోయాయి. దీంతో గిరి రైతులు ఈ ఏడాది వరి సాగు నష్టం కలుగ చేస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అధికారులను పంపించి పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని గిరి రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పొలంపై డ్రైనేజీ చెత్త పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర-జి.కె.వీధి : గూడెం కొత్త వీధి మండలం పూజారి పాకలు వీధి పూజారి లింగేశ్వరమ్మ వరి పొలం పై శనివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు రోడ్డుపైన తీసిన డ్రైనేజీల చెత్తాచెదరం ప్లాస్టిక్ కవర్లు ,సీసాలు బీరుసీసాలు, మందు సీసాలు, లతో మా పొలంలోకి కొట్టుకొని రావడంతో పొలమంతా చెత్తతో నిండిపోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ఇలాగే పొలంలోకి చెత్త చెదరం రావడంతోపంచాయతీ సెక్రెటరీ మండల అధికారులు కు పలుమార్లు తెలియజేసి వినితులు ఇవ్వడం జరిగిందన్నారు. చెత్త చెదారం ప్లాస్టిక్ కవర్లు సీసాలు మందు సీసాలు బయటకు తీసుకువెళ్లి పారేస్తామని అలాగే పైనుండి వచ్చే వర్షపు నీరును పంట కాలువలను తవ్వించి నీరును మళ్లీస్తామనీ పంచాయతీ అధికారులు హామీ ఇవ్వడం జరిగిందన్నారు.అయినా ఇప్పటివరకు పంట కాలువలు తీయలేదు, చెత్త చేదారం బయటికి తీసుకువెళ్లే దాఖలు లేవని ఆమె పేర్కొన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తతో నిండి పోయిన పొలంనికి నష్టపరిహారం ఇప్పించలా పొలానికి పంట కాలువలు తీసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆమె కోరారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండలంలో వినాయక చవితి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం దుంబ్రిగూడ లో అల్లూరి యూత్ ఆధ్వర్యాన వినాయకుడికి ప్రత్యేక పూజలను భక్తులు గిరిజనులు నిర్వహించారు. ఆరుకు కించుమండ, గుంటసీమ, సాగర పంచాయతీల్లో ప్రత్యేక మండపాలతో వినాయకుడి ప్రత్యేక పూజలనూ గిరిజనులు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు ప్రసాదాలను పంచి పెట్టారు.

కేంద్ర మంత్రిని కలిసిన విలీన మండలాల నాయకులు

విశాలాంధ్ర-ఎటపాక : అల్లూరి రంపచోడవరం నియోజక వర్గం సంబంధించిన ముంపు మండలాల నాయకులు కేంద్ర పౌర విమానాల శాఖ మంత్రి అయిన కింజరపు రామ్మోహన్ నాయుడుని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలం సీతారామచంద్ర స్వామివారి శాలువాతో సత్కరించి మెమొంటో, ప్రసాదాలు తలంబ్రాలు అందజేసారు. నాలుగు మండలాల్లో పోలవరం కట్టడం వల్ల వచ్చే సమస్యల గురించి క్లుప్తంగా వివరించి ఇక్కడ ప్రజలు కలుగుతున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. త్వరలో ముంపు మండలాలను పర్యటిస్తానని చెప్పినారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త బాచినేని రామకృష్ణ, ఎటపాక మండలం ఐటిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ పాల్గొన్నారు.

భారీ వర్షాలకు ఇల్లు నేలమట్టం

విశాలాంధ్ర-అరకులోయ : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గాను అరకులోయ మండలం మాడగడ పంచాయితీ మాడగడ గ్రామంలో ఇళ్లలోకి నీరు చేరింది. ఓ ఇంటిలోకి వర్షపు నీరు అధికంగా చేరడంతో ఇల్లు నేలమట్టమయ్యింది.

ప్రజా ప్రతినిధులకు కొమ్ముకాస్తున్న విద్యాశాఖ అధికారులు

- వారం వ్యవధిలోని ఒకే పాఠశాలలో రెండు డిప్యూటేషన్లు
- గందరగోళంలో ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-పాడేరు : ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ కాలం పనిచేసిన ఉపాధ్యాయులను వారి సామర్థ్యం మీదా డిప్యూటేషన్‌పై వేరే పాఠశాల లకు ట్రాన్స్ఫర్ చేయడం సర్వసారధారణం. కానీ మన్యం ప్రాంతంలో కొంతమంది ఉపాధ్యాయులు వారికి అనుకూలమైన స్థానాలలో స్థానిక ప్రజాప్రతి నిధులను ఆశ్రయించి వారికి కావలసిన స్థలాల్లో పోస్టింగ్లాంగుల కోసం ప్రజాప్రతినిధులతో సంబంధిత అధికారులపై ఒత్తిడి తెచ్చి పోస్టింగ్లు తెచ్చుకుంటున్నారు. దీనివలన సామర్థ్యం ఉండి అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పోస్టింగులు రాలేనటువంటి పరిస్థితి ఏర్పడింది. దీనికి ప్రధాన కారణం రాజకీయ నాయకులు వారి అభ్యర్థులకు సహకరించడం, అధికారులు రాజకీయ నాయకు లకు కొమ్ము కాయడం వారి ప్రోత్బలంతో పోస్టింగులు ఇవ్వడం జరుగుతుంది. దీనికి ఉదాహరణ పెదబయలు మండలం గోమంగి మినీ గురుకులం పాఠశాలలో ఒకే పోస్టుకి వారం వ్యవధిలో ఇద్దరు వ్యక్తులకు ఆర్డర్ ఇవ్వడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి రాజకీయ నాయకుల ఒత్తిల్లె కారణమని స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పటికైనా విద్యావ్యవస్థలో రాజకీయ జోక్యాలను తగ్గించి సంబంధిత అధికారులు రాజకీయ నాయకులు కొమ్ముకాయకుండ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు డిప్యూటేషన్ లపై బాధ్యతలు అప్పగించినట్లయితే పాఠశాలలో విద్యా వ్యవస్థ మెరుగుపడుతుందని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈవిధంగా రాజకీయ నాయకుల వతిల్లపై అనర్హులకు పోస్టింగులు ఇవ్వడం వలన గురుకుల పాఠశాలల్లో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని దీనివల్లనే పాఠశాలల్లో విద్యార్థులల్లో క్రమశిక్షణ లోపించడం ఇంకా అనేక సమస్యలు గురుకుల పాఠశాలలో జరుగుతున్నాయని, విద్యావ్యవస్థ గాడి తప్పు తుందని మేధవులు ప్రజా సంఘ నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు రాజకీయ నాయకుల ప్రోత్బలాలకు లోన్ కాకుండా వారి ఆధిపత్యాన్ని చూపించు

కోవడం కోసం ప్రస్తుత ప్రభుత్వ పార్టీలో ఉండి కూడా వారి వర్గాలకు సంబంధించినటువంటి వారి అనునయాలకు పోస్టింగులు ఇపిచుకోవలని చుడండం వారి ఆధిపత్యాన్ని చెలాయించి వారి విభేదాలను చూపించడం ఆపాలని అలాగే ప్రభుత్వ విద్యశాఖ అధికార్లు రాజకీయ నాయకుల వతీలకు లోనుకాకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా వారి భవిష్యత్తును కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు. దీనిపై సంబంధిత అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

కూలిపోయిన వంతెన... గ్రామాలకు తెగిపోయిన సంబంధాలు

వంతెనను ఎంపీపీ, పంచాయతీ కార్యదర్శి పరిశీలన

విశాలాంధ్ర-చింతపల్లి/జీకే వీధి : కూలిపోయిన వంతెన కారణంగా గిరి గ్రామాలకు సంబందాలు తెగి పోయాయి. ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవహిస్తున్న వరద తాకిడికి జీ.కే.వీధి మండలంలోని వంచుల పంచాయతీ చామగడ్డ వంతెన కూలిపోయింది. ఈ వంతెన కూలి పోవడంతో సుమారు 30 గ్రామాలకు సంబంధాలు తెగిపోయాయి. స్థానిక ఎంపీపీ బోయిన కుమారి,

ఆ పంచాయతీ కార్యదర్శి రాజ్యలక్ష్మి, వైకాపా నాయకుడు రాజేష్ లతో కలిసి కూలిపోయిన వంతెనను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్పపీడన ద్రోణి ప్రభావం మన్య ప్రాంతాన్ని అతలాకుతలం చేసిందన్నారు. ఒకవైపు పంట పొలాలు నీట మునిగిపోగా, మరోవైపు వంతెనలు కూలిపోయి గ్రామాలకు సంబంధాలు తెగిపోయాయన్నారు. ఈ పరిస్థితులను ఉన్నతాధి కారులకు నివేదిస్తానని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా పరిహారం అందేటట్లు చూస్తానన్నారు. కార్యక్రమంలో రహదారులు, వంతెనల పరిస్థితిపై సంబంధిత అధికారులతో చర్చించి త్వరగా వంతెనల నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ ఉపసర్పంచ్, శ్రీధర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర-వై.రామవరం: మండలంలోని వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు. దేవరమదుగులకు చెందిన లోతా సూర్యరెడ్డి(33) ఈనెల 5న సాయంత్రం 7 గం..లకు ఇంటినుండీ వెళ్లి ఇంతవరకు రాకపోవడం తో అతని భార్య వెంకటలక్ష్మి ఫిర్యాదు చేసి నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు. ఇంటి నుండి వెళ్ళేటప్పుడు నిక్కరుతో ఉన్నట్లు చెప్పిందన్నారు. ఆచూకీ తెలిసినవారు 9440904861కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

నేడు విద్యాసంస్థలకు సెలవు : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో విస్తృతంగా కురుస్తున్న వర్షాలు వలన అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అన్ని యాజమాన్యాల విద్యాసంస్థలకు ఈనెల 9వ తేదీన సెలవు ప్రకటిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్‌కుమార్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ సంయుక్తంగా ఆదివారం ఒక ప్రకటనలో తెలియ జేశారు. జిల్లాలో ఉన్న కళాశాలలు, ఉన్నత పాఠశాలలు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను మూసివేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. వాగులు గెడ్డలు దాటి బయటకు ప్రాంతాలకు ప్రయాణించవద్దని స్పష్టం చేశారు.

భారీ వర్షాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

- లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : అల్పపీడనం వలన రాబోయే రెండు రోజులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లా, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, రాకపోకలకు యిబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, నదులు, వాగులు, వంకలు, చెరువులను ఎవరూ దాటకుండా, దిగకుండా సూచనలు చేయాలని ఆయన తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరూ ఉండరాదని ఆయన ఆదేశించారు.తక్షణం పునరావాస కేంద్రాలకు తరలించాలని స్పష్టం చేశారు. కొండ శిఖర గ్రామాల పరిస్థితిని గమనించి వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు.ఒడిషాలో భారీ వర్షాలు పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ఆకస్మికంగా వరదలు వచ్చే సమయంలో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురి అవుతారని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి ప్రదేశాల్లో పోలీసు, వాలంటీర్లు లేదా ఇతరులను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారించాలన్నారు. పంచాయతీరాజ్, ఇరిగేషన్ సిబ్బంది చెరువులు, అనకట్టలు తనిఖీ చేయాలన్నారు. సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, గేట్లు, లాకులు తనిఖీ చేసి సక్రమంగా పనిచేసేటట్లు చూడాలని, అవుట్ ఫ్లో సక్రమంగా ఉండే విధంగా చూడాలని ఆయన అన్నారు. తోటపల్లి రిజర్వాయర్ కు ఒడిషాలో కురిసిన వర్షాలకు 5 వేల క్యూసెక్కుల నీరు చేరిందని, వర్షాల దృష్ట్యా 6 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని కార్యనిర్వాహక ఇంజినీర్ ఆర్ రామచంద్రరావు తెలిపారు. పెద్దగడ్డ రిజర్వాయర్ నుండి 3 వందల క్యూసెక్కుల నీటిని, వెంగళరాయసాగర్ నుండి 6 వందల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని జలవనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ ఆర్ అప్పల నాయుడు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎం.పి.డి.ఓలు తదితరులు పాల్గొన్నారు.

మళ్ళీ విజృంభిస్తున్న సునకాలు...

బట్లభద్రలో ఒకరిపై దాడి

విశాలాంధ్ర-జియ్యమ్మవలస :మండలంలోని కన్నపుదొరవలస, బిత్తరపాడు గ్రామపంచాయతీలలో కుక్కలు శని,ఆదివారాలలో మరోసారి విజృంభించగా ప్రజలు భయాందోళన చెందుతున్నారు. శనివారం సాయంకాలం బిత్రపాడు గ్రామానికి చెందిన బోను ప్రసాద్ అనే యువకుడుపై బట్లభద్ర సమీపంలో కూరాకులమడి వద్ద ఉన్న పంట పొలాలను చూసేందుకు వెళుతుండగా కుక్కలు అతనిని గాయపరిచాయి. ఇంతలో మరో ఇద్దరు రావడంతో కేకలు విని అవిపారిపోయాయి లేకుంటే ఆవ్యక్తికి ప్రాణహాని జరిగేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. అలాగే ఆదివారం ఉదయం కన్నపుదొర వలస పంచాయితీ సుభద్రమ్మవలస గ్రామానికి చెందిన చుక్క తిరుపతి, ఎలమంచిలిశ్రీను అనే ఇద్దరిపై కూడా గ్రామసమీపంలోని దాడికి యత్నించాయి అయితే వారిద్దరి వద్ద కర్రలు ఉండడంతో వెనుతిరిగాయి. దీనితో కన్నపుదొరవలస, గవరమ్మపేట, బాసంగి, బిత్తరపాడు, నిమ్మలపాడు, బట్లభద్ర గ్రామాలలో ప్రజలు తీవ్రభయాందోళనలతో బిక్కుబిక్కుమంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని పూర్తిగా నిర్మూలన చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

నదీతీర ప్రాంతాలను అధికారులు పరిశీలన

విశాలాంధ్ర-వీరఘట్టం : మండల పరిధిలో నది ప్రవాహ ప్రాంతాలను ఆదివారం రెవెన్యూ అధికారులు పరిశీలన చేశారు ఈ పరిశీలనలో కడకెల్లా, కిమ్మి, చిట్ట పాడి వలస, గడగమ్మ, పివిఆర్ పురం, అలాగే నాగావళి నది ప్రవాహిక ప్రాంతాలను పరిశీలన చేశారు ఏరు తీవ్రంగా ప్రవహిస్తున్నాడంతో ప్రజలందరూ నదిలోకి దిగరాదని సూచనలు చేశారు రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ నాయుడు వీఆర్వోలు చక్రి రఘు తదితరులు ఉన్నారు.

నేడు గ్రీవెన్స్ రద్దు : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : భారీవర్షం సూచన మేరకు నేడు సోమవారం నిర్వహించాల్సిన గ్రీవెన్స్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక)ను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. భారీ వర్షాలు కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు పొంగి ప్రవహించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. వాటిని దాటుకుంటూ రావడం సురక్షితం కాదన్నారు. కావున గ్రీవెన్స్ రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ఈవిషయాన్ని పార్వతీపురం మన్యంజిల్లా ప్రజలు గమనించి వ్యయ ప్రయాసలకు గురి అవుతూ పార్వతీపురం వరకు రావద్దని విజ్ఞప్తి చేశారు.

నేడు పాఠశాలలకు సెలవు

విశాలాంధ్ర-పార్వతీపురం: వర్షాలు కారణంగా పార్వతీపురం మన్యం జిల్లా లోని పాఠశాలలకు సోమవారం సెలవును ప్రకటిస్తు న్నట్లు కలెక్టరు ఏ.శ్యాంప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ కేంద్ర హెచ్చరిక మేరకు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయనన్నారు. ఈఅంశాన్ని దృష్టిలో పెట్టుకొని పాఠశాలలకు ముందస్తుగా సెలవు ప్రకటించడం జరిగిందని, జిల్లా విద్యా శాఖ అధికారి, మండల విద్యాశాఖాధికారులు దీన్ని గమనించి తగుచర్యలు చేపట్టాలని ఆదేశించారు.

వరద బాధితుల కోసం ఉద్యోగిని ఆర్థిక సాయం : ఎమ్మెల్యే హర్షం

విశాలాంధ్ర-బెలగాం : వరద బాధితుల సహాయార్థం ఉద్యోగులు ముందుకు రావడం శుభ పరిణామం అని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. కొమరాడ మండలం రెవెన్యూ శాఖలో అధికారి గణేష్ కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఉద్యోగి 16 వేల రూపాయలు వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యేకు అందజేశారు. ఉద్యోగినిని ఎమ్మెల్యే అభినందించారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆపన్నహస్తం అందించాల్సిన అవసరం ఎంతో ఉందని దానిని గుర్తించి ముందుకు వస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్‌సిఎస్ కార్మికులను ఆదుకోండి

ఎమ్మెల్యేకు కార్మికులు వినతి అందజేత

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని లచ్చయ్యపేట ఎన్‌సిఎస్ చక్కర కర్మాగారంలో పనిచేసిన కార్మికులను ఆదుకోవాలని కోరుతూ కార్మికులంతా ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్రకు ఆదివారం వినతి పత్రాన్ని అందజేశారు. 2021 ఏప్రిల్లో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కర్మాగారంలో పనిచేసిన 264మంది సీజనల్ కార్మికులందరిని విధులనుండి నిలిపివేసిందని తెలియజేశారు. పదవి విరమణ చేసిన కార్మికులకు, చనిపోయిన కార్మికులకు కర్మాగారంతరఫున అందాల్సిన బెనిఫిట్స్, పిఎఫ్, గ్రాట్యూటి తదితర రాయితీలు అందలేదని, ఇదిగో అదిగో అంటూ కాలక్షేపం చేసినట్లు తెలిపారు. కార్మికులు విధులులేక, జీతభత్యాలులేక ,ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నట్లు ఎమ్మెల్యేకు వివరించారు. తమకు న్యాయం చేయాలని వారంతా విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే విజయ్ చంద్ర స్పందిస్తూ సోమవారం నాడు కర్మాగారానికి విచ్చేసి కార్మికులను కలిసి చర్చిస్తానని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో కార్మికనాయకులు సాల కొండలరావు, పల్లా శ్రీరామ్, బార్నాల అప్పారావు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు: జిల్లాలో, పొరుగునున్న ఒడిషా రాష్ట్రంలో భారీ వర్షాలు కరుస్తున్నుందన వాగులు పొంగి ప్రవహించడంతో నీటిప్రవాహం పెరుగుతుందని దీనిపట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంధ్యారాణి సూచించారు.భారీ వర్షాలు కురుస్తున్నందున వాగులు,గెడ్డలు పొంగి పొరలే అవకాశం ఉందన్నారు.గెడ్డల పరివాహక ప్రాంతాలలో ఉన్నవారు అత్యవసర పరిస్థితుల్లో తప్ప మిగిలిన సమయంలో బయటకు రావొద్దని సూచించారు.ముప్పు ప్రాంతాలను సందర్శించి ప్రజలను అప్రమత్తం చేయాలని అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించాలంటూ కలెక్టర్‌కు ఆదేశించామన్నారు. భారీ వర్షన సూచన నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు ప్రాణనష్టం,ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించానని తెలిపారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం : మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు: మండలంలో కందులపదం పంచాయతీ తీన్‌సామంతవలసలో శనివారం రాత్రి విద్యుత్ షాక్‌తో మహిళ మృతిచెందింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తీన్‌సా మంతవలస గ్రామానికి చెందిన సీదరపు ఇందిరమ్మ(50) రాత్రి ఇంట్లో ఉన్న ఇనుపు తీగపై ఆరబెట్టిన బట్టలు తీస్తుండగా విద్యుత్ షాక్ తగిలి మరణించింది. షాక్ తగిలిన వెంటనే ఇందిరమ్మ కింద పడిపోవడాన్ని చూసిన మనవరాలు గ్రామస్థులకు తెలియజేసింది. గ్రామస్థులు వచ్చి రక్షించేందుకు ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది అప్పటికే ఇందిరమ్మ మృతిచెందింది.బట్టలు ఆరేసుకునే ఇనుపతీగ శ్లాబులో ఉన్న ఐరన్ రాడ్లకు కలిపి ఉన్న కొక్కేమునకు కట్టిఉంది. ఈ తీగకు విద్యుత్ ఎర్త్ కావడంతో ప్రమాదం సంభవించింది. మృతురాలకు భర్త తౌడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఒక కుమార్తె సీదరపు.అనూష అన్నంరాజువలస ఎంపిటిసి సభ్యురాలు, మరో కుమార్తె మెల్లిక.చంద్రకళ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్సై నర్సింహమూర్తి తెలిపారు. బాధిత కుటుంబాన్ని మంత్రి సంధ్యారాణి చరవాణిలో మాట్లాడి కుటుంబానికి ధైర్యం చెప్పారు. జరిగిన సంఘటన పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడంతోపాటు ప్రభుత్వం ఆదుకుంటుందని అధైర్యపడవద్దని భరోసా కల్పించారు.

నదీపరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని సువర్ణముఖి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ రాములమ్మ, ఎంపిడిఓ జావేద్, ఎస్సై రాజేష్‌లు తెలిపారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఎస్పీ ఇతర ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు తుఫానుపై తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు గ్రామాల్లో సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. కొత్తవలస దాముపద్ద, పలు గ్రామాల్లో సువర్ణముఖినది ప్రవహించే నీలాంటి రేవుల వద్ద ప్రజలు వెళ్లకుండా సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది తగుచర్యలు తీసు కుంటున్నట్లు తెలిపారు. గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది కూడా అందుబాటులో ఉండే పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహిస్తునట్లు ఎంపిడిఓ తెలిపారు.

విజయవాడ వరద బాధితులను ఆదుకోవాలి

ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

విశాలాంధ్ర-బెలగాం : ఇటీవల కురిసిన భారీ వరదలకు గురైన విజయవాడ బాధితులకు అండగా నిలిచి ఆదుకోవాలని పార్వతీపురం మండలం అడ్డాపుశీల గ్రామంలో ఆదివారం ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధితులను మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. విరాళాలు ఇచ్చి సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ విరాళాల సేకరణ సోమ, మంగళవారంలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అయనతో పాటు రైతు సంఘం నాయకులు, గ్రామ పంచాయతీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజీ : 2
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
సోమవారం 9, సెప్టెంబరు 2024

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-జికె వీధి : బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా ఏజెన్సీలో వర్షాలు విస్తారంగా కురుస్తూ ఉండడంతో మంగళవారం వరకు తీవ్ర వాయుగుండంగా మారనుందని దీని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైసిపి జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరి ప్రసాద్ తెలిపారు. ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాలకు, కొండ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలు, కొండ చర్యలు విరిగిపడే వాగులు పొంగి అవకాశం ఉన్నందున ఇళ్ల నుండి బయటికి వెళ్లొద్దని, ప్రయాణాలు ఉంటే వాయిదా వేసుకోవాలని వినయక చవితి పండగ ముగింపు సందర్భముగా నిమజ్జనం కార్యక్రమం ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, లేదంటే వేడుకలు వర్షం తగ్గేవరకు వాయిదా వేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోసిరిబల రామారావు తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర వైద్యసేవల కోసం ర్యాపిడ్ రెస్పాన్స్ టీం సిద్ధంగా ఉండాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.విజయపార్వతి ఆదేశాలు

విశాలాంధ్ర-బెలగాం : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది వారి పరిధిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. విజయపార్వతి సూచించారు. ఈ మేరకు జిల్లాలో వైద్యాధికారులతో ఆదివారం జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అన్ని పిహెచ్సిల పరిధిలో అత్యవసర వైద్యసేవల నిమిత్తం ర్యాపిడ్ రెస్పాన్స్ టీం సిద్ధంగా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు, వెల్నెస్ కేంద్రాల్లో అవసరమైన మందులు, పరీక్షలు అందుబాటులో ఉంచాలన్నారు. వ్యాక్సిన్ నిల్వలు, నిర్వహణ గమనించాలన్నారు. పిహెచ్సిల్లో విద్యుత్ అంతరాయం కలుగకుండా ఇన్వర్టర్, బ్యాటరీ పనితీరు పరిశీలించుకోవాలన్నారు. కాన్పు తేదీ దగ్గరగా ఉన్న గర్భిణీలకు తగు రవాణా సౌకర్యం కల్పించి గర్భిణీ వసతి గృహాలు, ప్రాంతీయ, జిల్లా మరియు రిఫరల్ ఆసుపత్రుల్లో చేర్చాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా డయేరియా, సీజనల్ వ్యాధులు ప్రబలినట్లయితే ఎపిడిమిక్ టీంకు వెంటనే తెలియజేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలను అప్రమత్తం చేస్తూ కాచి చల్లార్చిన నీటిని, సాధ్యమైనంత వరకు వేడిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని, ఆరోగ్య సమస్య ఉంటే వైద్య సిబ్బందికి వెంటనే తెలియజేసేలా అవగాహన కల్పించాలన్నారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేస్తూ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వైద్య సేవలు అందజేయడంలో ఎక్కడైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగు చర్యలు ఉంటాయన్నారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. జగన్మోహనరావు మాట్లాడుతూ మారుమూల, గిరిజన, గిరిశిఖర ప్రాంత ప్రజలు వైద్య అవసరాలకు ఎటువంటి ప్రయాస పడకుండా అవసరమైన మందులు, పరీక్షలు అక్కడే అందుబాటులో ఉంచి, వారికి తగు నిర్దేశం చేస్తూ ఉండాలని సూచించారు. ఫీడర్ అంబులెన్స్ సర్వీసులను అవసరమైన చోట వెంటనే వినియోగించాలన్నారు. వైద్య సేవల నిమిత్తం ఫోన్ కాల్స్ కు తక్షణమే స్పందించాలన్నారు. ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. ఆరోగ్యపరంగా ప్రజలు ఎటువంటి ఆందోళన చెందకుండా వారికి తగు సూచనలు చేస్తూ వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.

వాహనాలను ఎస్ఐ తనిఖీ

విశాలాంధ్ర-సీతానగరం : మండల కేంద్రంలోని హనుమాన్ కోడలు వద్ద ఎస్సై రాజేష్ తనసిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు వాహనాలు తనిఖీలు చేపట్టామన్నారు.ద్విచక్ర వాహనాలు, ఆటోలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఆటో డ్రైవర్లు నిర్ణీత ప్రయాణికులతో వెళ్లాలన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని వివిధ గ్రామాల్లో 92 సింగిల్ విండో దరఖాస్తులు వినాయక చవితి ఉత్సవాలకు అనుమతుల కోసం వచ్చాయన్నారు. అన్నిగ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలను పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు చర్యలు కమిటీ సభ్యులు కూడా సహకరించాలని కోరారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా అసాంఘీక,అశ్లీల కార్యక్రమాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఇదిలా ఉండగా వర్షాలుదృష్ట్యా కూడా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈనెల 14న లోకదాలత్ కార్యక్రమం ఉండడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పలు కేసులను రాజీ చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

మృతుని కుటుంబానికి వైసిపి అండగా ఉంటుంది

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : విశాఖ జిల్లా అచ్యుతాపురం సెజ్ లో గల ఫార్మా కంపెనీలో ఇటీవల జరిగిన ప్రమాదంలో మరణించిన భాదిత కుటుంబానికి వైసిపి పార్టీ అండగా ఉంటుందని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి.శ్రీనివాసరావు అన్నారు. వైసిపి పార్టీ రాష్ట్ర అధినేత మాజీ సిఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి అండగా నిలిచేందుకు ఒక్కరికి 5 లక్షల రూపాయల చెప్పున ఆర్థిక సహాయాన్ని ప్రకటించి అందజేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా ఆదివారంపార్వతీపురం మండలం డోకుసీల పంచాయతీ, చెలంవలస గ్రామానికి చెందిన జవ్వాది పార్థశారది కుటుంబాన్ని పరామర్శించి ఐదు లక్షల చెక్కును అందచేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, జిల్లా పార్టీ అధ్యక్షులు పరీక్షిత్ రాజు, స్థానిక మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు నియోజకవర్గ ప్రజా ప్రతినిదులు, నాయకులు, పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుఫాన్‌పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రాబోయే రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉండటం వలన పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు.అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇంటి నుంచి బయటకు రావద్దని విద్యుత్ స్తంభాలు, ఎలక్ట్రికల్ లైన్స్ పట్ల రోడ్డు పక్కన ఉన్న డ్రైన్స్ పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని చిన్నారులు,గర్భిణీలు వృద్ధులు, బాలింతలు పట్ల మిగతా కుటుంబ సభ్యులు జాగ్రత్త వహించాలని చెట్ల క్రింద, భారీ హోర్డింగ్స్ క్రింద ఉండరాదని ఈ రెండు రోజులకు అవసరమైన నిత్యావసరాలను ముందస్తుగా ఇంటి వద్దనే ఉంచుకోవాల్సిందిగా కోరారు.పట్టణ పరిధిలోఅత్యవసరమైన సేవలు పొందుటకు గాను పురపాలక సంఘం కార్యాలయంలో తుఫాన్ కంట్రోల్ రూమ్ నెంబర్ 08963-221053కు కాల్‌చేసి సమాచారం అందచేయాలని, కంట్రోల్ రూమ్ నెంబర్ 24/7 అందుబాటులో ఉంటుందన్నారు.

తురుబొంగుల వాగు ఉధృతికి పశువులు, మేకలు గల్లంతు

విశాలాంధ్ర-చింతపల్లి : అల్పపీడన ద్రోణి ప్రభావం కారణంగా వరద ఉధృతికి మారుమూల కుడుము సారి పంచాయతీ తురుబొంగులు గ్రామానికి చెందిన రెండు ఎడ్లు, ఐదు మేకలు గల్లంతయిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాల ప్రకారం కుడుముసారి పంచాయతీ పరిధిలోని చింతలపాడు గ్రామం నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న పిల్ల కాలువ తురుబొంగుల వ్యవసాయ పంట పొలాలను పూర్తిగా జలమయం చేయడంతో పాటు, గ్రామ వాగు ఉప్పొంగడంతో పశువులు మేత నుంచి ఇంటికి వస్తున్న క్రమంలో జర్త శ్రీనుబాబుకు చెందిన రెండు దూడలు (ఎడ్లు), జర్త అబ్బాయి దొర, జర్త ఈశ్వరావు, పొత్తురు రాజారావు, జర్త సుమన్, మరిగేల కృష్ణబాబు లకు చెందిన ఐదు మేకలు వరద ఉధృతిలో గల్లంతయ్యాయి. వాగు ఉధృతికి కొట్టుకుపోయిన మేకలు, రెండు ఎడ్లకు సుమారు లక్ష రూపాయలు నష్టపోయామని, ప్రభుత్వం స్పందించి తమకు నష్టపరిహారం చెల్లించాలని, అదే క్రమంలో తమ గ్రామంలో వ్యవసాయ పంటలు పూర్తిగా ముంపుకు గురయ్యాయని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా గణపతి నవరాత్రులు ప్రారంభం

విశాలాంధ్ర-గంగవరం : వినాయక చవితిని పురస్కరించుకొని శనివారం గణపతి నవరాత్రులు మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని ప్రతి గ్రామంలోనూ భారీ గణనాధులను ప్రతిష్టించారు. శనివారం ఉదయం నుండి చవితి పందిళ్లలో ఏర్పాటుచేసిన గణనాధులను భక్తులు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే తీర్థప్రసాదాలను స్వీకరించారు. తొమ్మిది రోజులపాటు జరిగే నవరాత్రి వేడుకలలో పలుచోట్ల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుకు ఉత్సవ కమిటీలు సన్నద్ధమవుతున్నాయి. గణపతి నవరాత్రుల నిర్వహణకు యువకులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

ఘాట్ రోడ్లలో వాహనాలు నిషేధం

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొండ చర్యలు విరిగిపడే అవకాశం ఉన్నందున జిల్లావ్యాప్తంగా ఘాట్రోడ్లలో వాహనాల రాకపోకలు నిషేధిస్తూ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా నర్సీపట్నం సీలేరు ఘాట్ రోడ్, వడ్డాది పాడేరు ఘాట్ రోడ్, అరకు అనంతగిరి ఘాట్ రోడ్, రంపచోడవరం మారేడుమిల్లి, చింతూరు ఘాట్ రోడ్ లలో వాహనాలు రాకపోకలు నిషేధించడం అయిందని, వాహనాలు ఘాట్ రోడ్లలో రాకపోకలు సాగించకుండా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి : సీపీఎం డిమాండ్

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో తూరుమామిడిలో ప్రభుత్వ భూమిని ప్రభుత్వానికే అమ్మేసిన సర్పంచ్ రెడ్డి కృష్ణమనాయుడిని క్రిమినల్ కేసు పెట్టి అరెస్టు చేయాలని, పేదలు కట్టుకున్న ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని, పేదలపై జులుం ఆపాలని, భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ 13వ తేదీన మండల ఆఫీసు వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్టు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు కొల్లి గంగునాయుడు తెలిపారు. ఈ సందర్భంగా తూరుమామిడిలో పేదలతో కలసి కరపత్రాన్ని విడుదల చేశారు ఈ సందర్భంగా గంగునాయుడు మాట్లాడుతూ తూరుమామిడిలో తనకు ఎటువంటి హక్కులు ఎస్.ఎఫ్.ఏ.లో లేనప్పటికీ సర్పంచ్ రెడ్డి కృష్ణం నాయుడు తను ,తన అనుచరులు పేరున రికార్డులు మార్పించి జగనన్న కాలనీకి ప్రభుత్వ భూమి అమ్మివేశాడని దీనిపై లోకాయుక్తలో ఫిర్యాదు చేయగా రెవిన్యూ అధికారులే తూరుమామిడి జగనన్న ఇళ్ల స్థలాలు కొనుగోలు లో తప్పులు జరిగాయని అంగీకరించారని అధికారులపై చర్యలు తీసుకుంటామని, డబ్బు రికవరీ చేసి ప్రభుత్వానికి కడతామని, వాస్తవ సాగుదారులకు భూమి అప్పజెప్తామని అంగీకరించినప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్యలు రెవెన్యూ అధికారులు తీసుకోలేదని అన్నారు, అలాగే ఇంత చేసిన సర్పంచ్ రెడ్డి కృష్ణం నాయుడు అధికార పార్టీలో చేరికతో ఆయనపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వెంటనే ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, డబ్బు ప్రభుత్వానికి జమ చేయాలని, అధికారులు పై చర్యలు తీసుకోవాలని, భూమి రైతులు కు అప్ప చెప్పాలనిడిమాండ్ చేశారు గతంలో ఇలాగే కొంతమంది మక్కువ మండలంలో రికార్డులు ట్యాంపరింగ్ చేస్తే అధికారులపై చర్యలు తీసుకొని, వారినీ అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారని గుర్తు చేశారు, ఇప్పుడు ఎందుకు అలా చేయడం లేదని నిలదీశారు. మండలంలో బడాబాబులు అనేక చోట్ల భూ కబ్జాలు చేస్తున్నప్పటికీ రెవిన్యూ అధికారులు నిమ్మక నేరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. తూరు మామిడి లో సుమారు 20 ఎకరాల భూమి గిరిజనులు కు , పేదల కు ఇచ్చిన" డి "పట్టా భూములు రికార్డ్ మార్చి వేశారని అన్నారు,మక్కువ లో మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న బైరిసాగరం చెరువు సుమారు 20 ఎకరాలు ఉండగా ఇప్పుడు పదేకరాలే ఉందని మిగిలిందంతా కబ్జాకు గురి అయిందని అందులో కొంతమంది కోటీశ్వరులు భారీ భవనాలు నిర్మించి కిరాణా ,బట్టల షాపులు ,హొటల్లు, మందులు షాపులు కట్టేసి దర్జాగా అనుభవిస్తున్నారని అన్నారు మజ్జి గౌరమ్మ గుడి వద్ద ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి 30 సెంట్లు ప్రభుత్వ భూమిని ఏకంగా తన లేఔట్ లో కలిపేసుకున్నాడని ములక్కాయ వలసలో ఓ తెలుగుదేశం పార్టీ నాయకుడు పాపయ్య వలస గ్రామానికి చెందిన దళితుల భూమి 22 ఎకరాలు 30 ఏళ్లుగా దర్జాగా అనుభవిస్తున్నాడని, ఏ వెంకంపేటలో మెయిన్ రోడ్డు కు ఆనుకొని సుమారు 7 ఎకరాలు విస్తీర్ణం గల చెరువును పెత్తందారులు తోటలు వేశారని, ఇళ్లు కట్టేశారు అని అన్నారు వెంగలరాయ సాగర్ కాలువ పై మేలాపు వలస కాలనీ వద్ద ఇల్లు, షాపులు కట్టేసారని వెంగళరావు సాగర్ ప్రాజెక్టు దిగువునా ఇతర జిల్లాల నుంచి వచ్చిన కొంతమంది భూస్వాములు ఏకంగా ఊరే కట్టేసారని ఇవేవీ రెవెన్యూ అధికారులకు కనిపించడం లేదని అన్నారు. కొంతమంది పేదలు తూరు మామిడి లోఇళ్ల స్థలాల స్థలంలో ఇల్లు కట్టుకుంటుంటే రెవెన్యూ అధికారులు జులుం ప్రదర్శించి పోలీసులను పంపించి నోటీసులు ఇప్పించి దౌర్జన్యం చేస్తున్నారని ఇది అన్యాయం అని అన్నారు, పేదల పట్టాలు రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు అలాగే మండలంలో భూకబ్జాలకు పాల్పడుతున్న పెత్తందారులపై చర్యలు తీసుకొని ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు, మండలం లో పేదలు, గిరిజనులు అనేక గ్రామాల్లో ప్రభుత్వ, ఫారెస్ట్ భూములు సాగుచేస్తున్నారు అని వారి అందరికీ పట్టాలు ఇవ్వాలని అని డిమాండ్ చేశారు.ఈ సమస్యలపై 13వ తేదీన మక్కువ లో జరిగే ప్రదర్శన, ధర్నా కు ప్రజలు అందరూ రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో తూ రు మామిడి 4వ వార్డు మెంబర్ కొల్లి శంకర్రావు, ఎగిరెడ్డి సూర్యనారాయణ, మాజీ వైస్ ప్రెసిడెంట్ కర్రీ గౌరినాయుడు, మడక ధనుంజయ, దుగ్గాడ తిరుపతి రావు, యాంద్రాపు పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకుందాం

- అక్టోబర్ 6,7,8 తేదీలలో రాష్ట్రస్థాయి 20వ విద్యా వైజ్ఞానిక మహాసభలు
- 80 వసంతాల ఓక్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయండి
- ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిరంజీవి

విశాలాంధ్ర-బెలగాం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుత విద్యా విధానం స్థానంలో శాస్త్రీయ, స్వతంత్ర, ప్రజాతంత్ర, కామన్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని. విద్యలో కేంద్ర ప్రభుత్వం విపరీతమైన జోక్యాన్ని కూడా తగ్గించాలని, రాష్ట్రాలకు విద్యా విధానంలో పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలని, అన్ని రాష్ట్రాలతో పాటుగా మన రాష్ట్రంలో కూడా విద్యా సంస్థలన్నింటిని ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి స్వతంత్ర విద్యా బోర్డును ఏర్పాటు చేసి వాటి అధీనంలో విద్యా విధానాలను రూపొందించి, స్థానిక పరిస్థితులను అనుకూలమైన విద్యా విధానాలను అందించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. చిరంజీవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఆదివారం ఎపిటిఎఫ్ పార్వతీపురం మన్యం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మహాసభలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 80 వసంతాల ఓక్ జూబ్లీ వేడుకలు ప్రారంభ వేడుకలు ఫెడరేషన్ జన్మస్థానమైన తూర్పుగోదావరి జిల్లా తాపేశ్వరంలో ఏప్రిల్ 16వ తేదీన నిర్వహించడం జరిగిందని, నాటి నుండి నేటి వరకు ప్రారంభ వేడుకలకు కొనసాగింపుగా మండల స్థాయి, జిల్లా స్థాయి 20వ విద్యా వైజ్ఞానిక మహాసభలు నిర్వహించడం జరుగుతూ ఉందన్నారు. ఈ మహాసభలకు ముగింపుగా రాష్ట్ర స్థాయిలో మన విద్యలనగరం విజయనగరంలో ఫూల్ బాగ్ రోడ్ లో గల, జగన్నాథ కళ్యాణ మండపం (జె కన్వెన్షన్) లో అక్టోబర్ 6, 7, 8 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు, కవులు, కళాకారులు, ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయవలసిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ జిల్లా స్థాయి సభకు జిల్లాలో గల అన్ని మండలాల నుండి 100 మంది వరకు కార్యకర్తలు హాజరయ్యారు. ఈ మహాసభల్లో ఫెడరేషన్ 80 వసంతాలు పూర్తయిన సందర్భంగా 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కార్యకర్తలకు చిరు సత్కారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎ. సదాశివరావు మాట్లాడుతూ, సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ లను ఎపిటిఎఫ్ గా పూర్తిగా తిరస్కరిస్తున్నామని, ఓపిఎస్ ను మాత్రమే ఉపాధ్యాయులుగా, ఉద్యోగులుగా మేము అంగీకరిస్తున్నామని, ఇది తప్ప మరే ప్రత్యామ్నా అవసరం లేదన్నారు. ఐఫియా చీఫ్ పాట్రన్ కె. సుబ్బారెడ్డి విద్యార్థుల్లో, సమాజంలో పెరుగుతున్న హింసా ప్రవృత్తి విపరీత దోరణులు - వాటి నివారణ చర్యలు అన్న విషయంపై చక్కని సందేశాన్ని ఇచ్చి విద్యార్థుల్లో ఏమి పెంపొందించాలని తెలిపారు. జిల్లా అధ్యక్షులు ధనుంజయ నాయుడు సంఘ విధాన పత్రంపై చర్చించి చేయాల్సిన సవరణలను ఆమోదించి రాష్ట్ర మహాసభలకు ప్రతిపాదనలుగా నివేదించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి. కూర్మి నాయుడు జిల్లా శాఖ నివేదికను ప్రవేశ పెట్టగా దీనిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. ఈశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ధనంజయరావు, విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వి పైడ్రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. వెంకటనాయుడు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం. శివున్నాయుడు, మహిళా కార్యకర్తలు ఎ. భవాని, ఎం. శారదా దేవి, ఎం. అన్నపూర్ణ, మన్యం జిల్లా సహాధ్యక్షులు కెవిఎస్ఎన్ మూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు శేషగిరిరావు, వెంకటరమణ, డిజె ప్రసాద్, కార్యదర్శులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు సీతానగరం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. సత్యంనాయుడు, పి. సత్యనారాయణ, బలిజిపేట మండల శాఖ అధ్యక్షులు సిహెచ్ రాము, కార్యకర్తలు, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భారీ వర్షాలపట్ల అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : అల్పపీడనం వలన రాబోయే రెండు రోజులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లా, మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ - 08963 293046 ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పార్వతీపురం, పాలకొండ రెవిన్యూ డివిజనల్ కార్యాలయాలు, మండలాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లోతట్టుప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, రాకపోకలకు యిబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, నదులు, వాగులు, వంకలు, చెరువులను ఎవరూ దాటకుండా, దిగకుండా సూచనలు చేయాలని ఆయన తెలిపారు.శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవరూ ఉండరాదని ఆయన ఆదేశించారు. తక్షణం పునరావాస కేంద్రాలకు తరలించాలని స్పష్టం చేశారు. కొండ శిఖర గ్రామాల పరిస్థితిని గమనించి వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు.గణేష్ ఉత్సవాలలో భాగంగా నిమజ్జనం చేయడం జరుగుతుందని, వారికి తగు జాగ్రత్తలు, సూచనలు చేయాలని ఆదేశించారు.ఒడిషాలో భారీ వర్షాలు పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆకస్మికంగా వరదలు వచ్చే సమయంలో వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురి అవుతారని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి ప్రదేశాల్లో పోలీసు, వాలంటీర్లు లేదా ఇతరులను ఏర్పాటుచేసి ప్రమాదాల నివారించాలన్నారు. పంచాయతీరాజ్, ఇరిగేషన్ సిబ్బంది చెరువులు, అనకట్టలు తనిఖీ చేయాల న్నారు. సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, గేట్లు, లాకులు తనిఖీ చేసి సక్రమంగా పనిచేసేటట్లు చూడాలని, అవుట్ ఫ్లో సక్రమంగా ఉండే విధంగా చూడాలని ఆయన అన్నారు. వానలు కురిసేటపుడు సెల్ఫీలు తీసుకోవడానికి, వరదల్లో ఈత కొట్టడానికి ఎవరూ ప్రయత్నించవద్దని ఆయన కోరారు.వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ఎటువంటి దుర్ఘటనలు సంభవించరాదని ఆయన స్పష్టం చేశారుతోటపల్లి రిజర్వాయర్‌కు ఒడిషాలో కురిసిన వర్షాలకు 5 వేల క్యూసెక్కుల నీరు చేరిందని, వర్షాల దృష్ట్యా 6 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశామని కార్యనిర్వాహక ఇంజినీర్ ఆర్ రామచంద్ర రావు తెలిపారు.పెద్దగడ్డ రిజర్వాయర్ నుండి 3 వందల క్యూసెక్కుల నీటిని, వెంగళరాయసాగర్ నుండి 6 వందల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని జలవనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ ఆర్ అప్పల నాయుడు తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ సమాజ నిర్మాణానికి కృషిచేద్దాం

జన విజ్ఞాన వేదిక పార్వతీపురం మన్యం జిల్లా పిలుపు

విశాలాంధ్ర-బెలగాం : జన విజ్ఞాన వేదిక పార్వతీపురం మన్యం జిల్లా వార్షిక సమావేశం జిల్లా అధ్యక్షులు కొండపల్లి గౌరు నాయుడు అధ్యక్షతన పార్వతీపురంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ మాట్లాడుతూ అశాస్త్రీయ భావనలు, మూఢనమ్మకాలు అభివృద్ధికి ఆటంకం అని తెలిపారు. విద్య ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని, సైన్సు అన్ని సమస్యలకు పరిష్కారాన్ని ఇస్తుందన్నారు. కావున ప్రజాసైన్స్ ఉద్యమం ద్వారా శాస్త్రీయ సమాజ నిర్మానానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మూఢనమ్మకాల నిరోధక చట్టాన్ని చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మహేష్ మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబరాలలో జిల్లా ఉపాధ్యాయులందరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఎపిటిఎఫ్ 257 జిల్లా అధ్యక్షులు నల్ల బాలకృష్ణ మాట్లాడుతూ మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రజాసైన్స్ ఉద్యమాన్ని నిర్వహించడానికి జన విజ్ఞాన వేదిక (జెవివి)తో కలసి పనిచేస్తామన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గంట సోమశేఖర్ ను జెవివి జిల్లా నాయకత్వం అభినందించింది. సెప్టెంబరు 14,15 తేదీలలో అనంతపురంలో జరుగుతున్న జెవివి రాష్ట్ర వార్షిక సమావేశాలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కొండపల్లి గౌరునాయుడు, ఎస్.మహేష్‌లు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం నాయకులు సిహెచ్ రామకృష్ణ, జిల్లా ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయ ఫోరం నాయకులు సతీష్ రాజ్, జిల్లా సమతా కన్వీనర్ పెదప్రోలు శైలజ, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నాయకులు ఎన్ రాం గాంధీ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కుద్ర భాస్కర్, స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ నాయకులు యు.గోవిందరావు, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు వంగపండు వసంతనాయుడు, బి.సంతోష్‌కుమార్, జి.హేమ సుందర్రావు, జె.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ ప్రభావంతో భారీ వర్షం

ఉప్పొంగుతున్న కొండవాగులు

విశాలాంధ్ర-గంగవరం : మండలంలో ఆదివారం ఉదయం నుండి తుఫాను ప్రభావంతో భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో మండల కేంద్రమైన గంగవరం సైతం లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మండలంలోని కొండవాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి జాతీయ రహదారి 216ఇపై నుండి వర్షపు నీరు ప్రవహించింది గంగవరం, రంపచోడవరం ప్రధాన రహదారిలోని కుసుమరాయి గ్రామం సమీపంలో గల కొండ కాలువ ఉధృతంగా ప్రవహించడంతో ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేసిన రహదారికి గండిపడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండల సరిహద్దులో గల జడేరు వద్ద గల పెద్దేరు వాగు బ్రిడ్జిని తాకుతూ ప్రవహిస్తుంది.కొండ వాగు ల ఉధృతి ఎక్కువ ఉన్న నేపథ్యంలో పలుచోట్ల పోలీస్ రెవెన్యూ యంత్రాంగంవాగుల వద్ద కాపలా కాస్తున్నారు.సూరంపాలెం రిజర్వాయర్ లోనికి కొండ వాగుల ద్వారా ప్రాజెక్ట్ లోనికి వరద నీరు వచ్చి చేరడంతో ప్రాజెక్ట్ సామర్థ్యాలకు 105 మీటర్లకు అనుగుణంగా అధికంగా వస్తున్న వరదనీరును ప్రధాన కాలువ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తడం ద్వారా సుమారు 1000 క్యూసెక్కుల నీటిని బురద కాలువ పైకి విడుదల చేస్తున్నారు.

మహోన్నతమైనది హిందూ ధర్మం

ఎమ్మెల్యే విజయచంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రపంచంలో అత్యంత మహోన్నతమైనది హిందూ ధర్మం అని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు. వినాయక చవితి సందర్భంగా పార్వతీపురంలో పలు వినాయక మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతి పురాతనమైన నాగరికత కలిగిన ధర్మం హిందూ ధర్మం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశ విదేశాల్లోనూ హిందూ ధర్మానికి ప్రత్యేక గుర్తింపు ఉందని కొనియాడారు. ఇస్కాన్ టెంపుల్ కి వచ్చేవాళ్ళలో అధిక శాతం మంది విదేశీస్తులు ఉన్నారని ఆయన అన్నారు. హిందూ ధర్మం శాస్త్రీయంగా సాంప్రదాయంగా అందరూ ఆచరించాల్సిన అంశాలతో కూడుకొని ఉందని అన్నారు. హిందూ ధర్మంలో ప్రకృతిని, జీవులను, పంచభూతాలను ఇలా ప్రతి అంశాన్ని పూజించి ఒక మంచి సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు మానసిక ప్రశాంతత ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సిద్ధిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, వినాయక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ సస్పెండ్లను రద్దు చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: స్థానిక డిపోలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు కండక్టర్లను అక్రమంగా సస్పెండ్ చేశారని,ఈ అక్రమ సస్పెండ్లను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ గేట్ ఎదుట సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్.గణపతి డి.అపర్ణ, ఎం.ఎస్.మని కండక్టర్లను 1/2019 సర్క్యులర్‌కు భిన్నంగా సి&టి కేసులలో సస్పెండ్ చేయడం అన్యాయమని ఈ విషయాన్ని ఎంప్లాయిస్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. 1/2019 సర్క్యులర్ లోని అంశాలను అమలు చేసి పై ముగ్గురిపై చేసిన సస్పెండ్ ను తక్షణమే రద్దుచేసి విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఇందుకు నిరసనగా8,9,తేదీలలో ఎర్ర బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలియచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మారిపి.శ్రీనివాసరావు,డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ టీవీనాయుడు,డిపో కార్యదర్శి కత్తిరి నరసింగరావు, డిపో అధ్యక్షులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అల్పపీడన ద్రోణి పట్ల అప్రమత్తంగా ఉండండి

- వాయుగుండంతో పొంచి ఉన్న గండం
- ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్న ఎంపీపీ అనూష దేవి.

విశాలాంధ్ర-చింతపల్లి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం సోమవారానికి తీవ్ర వాయుగుండంగా మారనుందని వాతావరణ శాస్త్రవేత్తలు సూచిస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొండలను ఆనుకుని ఉన్న గ్రామాలలో వర్షాల కారణంగా కొండ చరియలు విరిగి పడే అవకాశాలు ఉన్నందున ప్రమాదాలు సంభవించక ముందే సురక్షిత ప్రాంతాలలో ఉండాలని ఆమె సూచించారు. వాగులు, వంకలు పొంగి పొర్లే అవకాశం ఉన్నందున అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజలను అప్రమత్తం చేయవలసిన అవసరం ఉందన్నారు. వర్షాల కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా చూడాలన్నారు. వాతావరణంతో పాటు, ఊట జలాలు కలుషితం కావడం వలన వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని, వర్షాలు వలన గృహాలు, పంట నష్టం, ఇతర ఏ నష్టం జరిగినా తన దృష్టికి తీసుకురావాలని మండలంలోని ప్రజాప్రతినిధులతో పాటు, ప్రజలకు ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు.

చింతపల్లి : చింతపల్లి - నర్సీపట్నం ప్రధాన రహదారి మధ్యలో బోడ

కొండమ్మ ఆలయ సమీపంలోని కొండ రహదారిలోని ప్రధాన మార్గంలో కొండచరియలు విరిగిపడి బండరాళ్లు దర్శనమిచ్చాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో మన్య ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వలన అడవి ప్రాంతం మెత్తబడి పెద్ద పెద్ద బండ రాళ్లు కొండ రహదారిలోకి అడ్డంగా దొర్లి వస్తున్నాయి. వాహనాలు ప్రయాణించే సమయంలో ఆ బండరాళ్లు దొర్లి వస్తే పెద్ద ప్రమాదం ఏర్పడు తుందని, రాత్రి సమయాలలో అయితే మరింత ప్రమాదం చోటు చేసుకుంటుందని, పలు మలుపుల వద్ద వెదురు చెట్లు రోడ్డుకు అడ్డంగా పడి ఉండటం వలన చింతపల్లి - నర్సీపట్నం మధ్య రాకపోకలకు కాస్త అంతరాయం ఏర్పడుతుంది. ఈ సందర్భంగా ఎటువంటి ప్రమాదం సంభవించకుండా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారే అవకాశాలున్న నేపథ్యంలో ప్రాణాలు చేయవద్దని స్థానిక తహసిల్దార్ రామకృష్ణ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా చింతపల్లి - నర్సీపట్నం లంబసింగి కొండ రహదారిలో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున చింతపల్లి - నర్సీపట్నం రాకపోకలు నిలుపుదల చేస్తున్నామన్నారు. ఘాట్ రోడ్డు మార్గంలో కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉందని, రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఇబ్బందులు కలిగే అవకాశాలు ఉన్నందున రాకపోకలు నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు. అదే క్రమంలో గ్రామాలలో విద్యుత్ స్తంభాలను ముట్టుకో రాదని, పాడుబడిన భవనాల వద్ద విశ్రాంతి తీసుకోరాదని, గ్రామాలలో ఏమైనా ప్రమాదాలు సంభవిస్తే వెంటనే వీఆర్వోకు సమాచారం తెలియపరచాలని, రాత్రి సమయాలలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

దుంబ్రిగూడ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గిరిజన ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ నాగమ్మ సూచించారు, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో వాగులు, గెడ్డల ఉప్పొంగి ప్రవహిస్తున్న అన్నారు. వాగులు, గెడ్డలు దాటకుండా గ్రామాల్లోనే సురక్షితంగా ఉండాలన్నారు.పంచాయతీల వారిగా వీఆర్వోలను, సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేసి 24 గంటలపాటు సిబ్బంది ఇందుబాటులో ఉంచామన్నారు. పంట నష్టాలు. ఆస్తి నష్టం జరిగితే ఆర్.ఐ హరిను సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

వై.రామవరం: వర్షాలు అధికంగా కూరుస్తున్నందున గిరిజన

గ్రామాలలోని ప్రజలు అప్రమత్తం గా ఉండలని ఎంపీడీవో సూచించారు. స్థానిక ఎస్ఐ సంతోష్ కుమార్, పంచాయితీ కార్యదర్శులు పలువగుల వద్ద గస్తీ నిర్వహించి అప్రమత్తత పై అవగాహన కల్పించారు.

వాడవాడలా కొనసాగుతున్న బొజ్జ గణపయ్య ఉత్సవాలు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని అన్నిగ్రామాల్లోనూ, వాడవాడల్లో, వీధివీధిలో, ప్రధానకూడల్లవద్ద, రామ మందిరాల్లోను వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారంనాడు ప్రారంభమైన ఈఉత్సవాలు మూడురోజులు, ఐదు రోజులు, తొమ్మిదిరోజులు పాటు భక్తిశ్రద్ధలతో చేయడం సర్వత్రా కనిపిస్తుంది. అన్నిగ్రామాల్లో యువత ఆధ్వర్యంలో ఎక్కువగా బొజ్జ గణపయ్య ఉత్సవాలు జరగడం గమనారు. సాంస్కృతిక కార్యక్రమాలతో, డెక్ లతో, పటాస్ సామాగ్రితో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ఆదివారం నాడు అనుపోవత్సవ కార్యక్రమం సందర్భంగా అన్నసంతర్పణ కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. హిందువులంతా తొలిపండుగగా వినాయక చవితిని భావిస్తారు. ఈపండగ తర్వాతే పండగన్ని వరుసగా వస్తాయని అర్చకులు, పూజారులు తెలిపారు. ఇదే ఇలా ఉండగా సీతానగరం మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలోనూ, ప్రధాన రహదారిలో వెలమ వారి వీధులను, సుంకర వీధిలోను, కుమ్మరవీదిలో, మెట్టు వీధిలో, గూడెంవీదిలో, పెదబోగిలలో, అప్పయ్యపేట, బుడ్డిపేటలలో అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగు తున్నాయి. పోటా పోటీగా విగ్రహాలను పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. విగ్రహాలు ఏర్పాటుచేసిన మండపాల వద్ద అలంకరణ అందరిని ఆకట్టుకుంటుంది. పూజలు చేసే వినాయక విగ్రహాలతో పాటు ఆరుబయట ఏర్పాటు చేసిన విగ్రహాలు సైతం అందరిని ఆకట్టుకుంటున్నాయి. ప్రతిరోజుఉదయం,సాయంత్రం వేళలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. వినాయక చవితి ఉత్సవాలకు మండలంలోని అన్ని గ్రామాల్లోని కమిటీలు సింగిల్ విండో పద్ధతిద్వారా పోలీసుల అనుమతులు కూడా పొందినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రామాల్లోని సచివాలయ మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బందిపాటు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. వినాయకుని అనుపోత్సవ సందర్భంగా ప్రత్యేక బందోబస్తును కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎటపాక : మండలం గన్నవరంలో గణపతి

నవరాత్రులు సంధర్భంగా విక్రమార్క యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక మండపాలలో ఊరేగింపు తో వినాయక విగ్రహాన్ని తీసుకొచ్చి మండపంలో కూర్చో బెట్టారు. మొదటి రోజు గణపతి పూజ నివాహించారు. శ్రద్ధగా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సృజన వినోదిని కమిటి ఆధ్వర్యంలో మండపాల్లో విఘ్నేశ్వర స్వామి నీ కూర్చోబెట్టి పూజలు నిర్వహించారు.

వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా

మండలంలో భాద్రపద శుద్ధ వినాయక చవితి సందర్భంగా రాజుపేట కాలనీ వడ్డిగూడెం వి ఆర్ పురం రేఖపల్లి తదితర గ్రామాలలో వినాయక మండపాలలో గణపతి దేవుని విగ్రహాలను ప్రతిష్టించి భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి తరించారు. మండపాలలో కొలువైన వినాయకునికి నవరాత్రి ఉత్సవాలను జరుపుకొనుటకు విద్యుత్ దీపాలంకరణలతో దేదీప్యమానంగా అలంకరించారు. స్వామివారిని పూజించే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆయా మండపాల భక్త కమిటీ సభ్యులుతగు ఏర్పాట్లను చేశారు.

వర్షాల దృష్ట్యా బస్సులు రద్దు

విశాలాంధ్ర-సీలేరు : అధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీలేరు మీదుగా భద్రాచలం, భద్రాచలం సీలేరు మీదుగా విశాఖ వెళ్లే బస్సులను రద్దు చేసినట్లు ఆర్టీసి అధికారులు వెల్లడించారు. వర్షాల కారణంగా దారకొండ, లంబసింగి ఘాట్ రోడ్డులో కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా ఈ చర్యలు చేపట్టారు. ఈ నెల 10వ తేదీ వరకు ఈ బస్సులను రద్దు చేయడం జరిగిందని, కావున ప్రయాణికులు గమనించాలని సూచించారు.

తుపాన్ ఎఫెక్ట్ ... వెలవెలబోయిన దారకొండ వారపు సంత

విశాలాంధ్ర-సీలేరు : తుపాన్ నేపథ్యంలో కురుస్తున్న వర్షాలకు జీకేవీధి మండలం దారకొండలో ఆదివారం జరిగే వారపు సంత వెలవెలబోయింది. ఈ సంతకు సుమారు 40 గ్రామాలకు పైగా ప్రజలు ఇక్కడకు వచ్చి సంత చేసుకోవడం జరుగుతుంది. అయితే వర్షాలు అధికంగా కురవడంతో ఈ సంత బోసిపోయింది. అల్లూరి జిల్లాలోనే పాడేరు, జి.మాడుగుల, చింతపల్లితో పాటు దారకొండ వారపు సంత పెద్ద సంతలుగా చెబుతుంటారు. అయితే తుపాన్ కారణంగా ఈ సంతకు వచ్చే వారి సంఖ్య తగ్గిపోవడంతో వ్యాపారులు ఇబ్బందులకు గురయ్యారు.

ఎడతెరిపి లేని వర్షాలతో ఉప్పొంగుతున్న వాగులు

విశాలాంధ్ర-హుకుంపేట : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గెడ్డలు, వాగులు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. మండలంలో ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు దిగువనున్న గెడ్డలు పొంగి పంతెసల పైనుంచి వరదనీరు దారలంగా ప్రవహిస్తూ రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గిస్తున్నాయి. గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో గిరిజనులు నిత్యవసర సరుకులు కొనుగోలుకు మండల కేంద్రానికి రాలేని పరిస్థితులు ఏర్పాడ్డాయి. మారుమూల ప్రాంతాల వారు తప్పకుండా కొండవాగుల్లో దిగి ప్రయాణాలు చేయాల్సిందే కాని గతం వారం రోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తూ గెడ్డల్లో దిగలేక గ్రామా ల్లోని ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మండల కేంద్రానికి సమీపంలో చీడిపుట్టు వంతెనపై నుంచి తడిగిరి గ్రామానికి వెళ్లె మార్గంలో చిన్న కాలువపై నుంచి వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుం ది. వర్షాలు మూలంగా వరి పంట పూర్తి స్థాయిలో నీటము నిగి పొలాల్లో మట్టి అధికంగా చెరింది. కొండచీ డిపు ట్టు,తడిగిరి, ఉక్కుర్బా, జాంకరంపుట్టు గ్రామాల్లో వరి పంటలు నీటమునిగాయి. ఈ విషయంపై స్థానికత తాసిల్దార్ రాజలక్ష్మి మాట్లాడుతూ చీడిపుట్టు వంతెనపై నుంచి వరద నీరు ప్రమాద స్థాయిలో ప్రవహిస్తుండడంతో స్థానిక విఆర్ఓ కొండలరావు, కానిస్టేబుల్ బి జలంధర్, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది గస్తీ ఏర్పాటు చేసి ఈ మార్గంలో వెళ్లి ప్రజలకు వాహన చోదకులకు గడ్డ తగ్గేంతవరకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేసామన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని కల్తునూరు చొక్కానపల్లి రెండు గ్రామాలలో ఓంకార్ చారిటబుల్ ట్రస్ట్, జీడిగుప్ప ఆరోగ్య కేంద్రం డాక్టర్ కే సూర్య ప్రకాష్ మెడికల్ క్యాంపు సిబ్బంది ఎస్ వెంకటలక్ష్మి ఎస్ బజారి కె అమ్మాజీ ఏ ఉషారాణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 140 మందికి వైద్య పరీక్షలు చేసి వారు గుర్తించినటువంటి బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ జ్వరాలు స్కిన్ సంబంధిత గుండె

సంబంధిత వ్యాధులకు అందరికి పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు .వాటితోపాటు పాలు రొట్టె ఆపిల్ జ్యూస్ అందరినకి అందించారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ దోమతెలను మంచిగా వాడమని వాటిని చేపలు పట్టవద్దుని ఆయన సూచించారు. ఓంకార చారి బుల్ ట్రస్ట్ చైర్మన్ ఎన్ బాలస్వామి గ్రామస్తులతో మాట్లాడుతూ మంచి ఆహారం తీసుకుంటూ అందరూ ఆరోగ్యంగా ఉండాలని వర్షాకాలం గోదావరి ప్రయాణాలు మానుకొని అందరూ దోమతెరలు జాగ్రత్తగా వాడుకొని కాసి చల్లార్చిన మంచినీటిని రాగాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఓంకార్ చారిటబుల్ ట్రస్ట్ మెంబర్స్ సీఎం రాజేష్ , మహేంద్ర ,ఎస్ వెంకటేశ్వర్లు, ఎస్ డి సలీం, వై శ్రీలత పి సోము, సీఎం రాజు, మల్లికార్జున్ ,రాము, తదితరులు పాల్గొన్నారు.